సాక్షి
పశ్చిమగోదావరి
గురువారం । 5 । అక్టోబర్ । 2023



ప్రతి ఇంటా ఆరోగ్యం

జగనన్న ఆరోగ్య సురక్షలో ఉమ్మడి పశ్చిమగోదావరిలో పలు ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించారు. పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. 8లో ▸



దుబాయ్ నుంచి స్వదేశానికి

ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లిన ఓ మహిళకు టీబీ సోకగా, వైద్యం కోసం అర్జీ పెట్టుకుంది. ఎట్టకేలకు ఉన్నతాధికారుల సహకారంతో ఆమె ఏలూరు చేరుకుంది. 8లో ▸



చురుగ్గా ఈ-కేవైసీ నమోదు

ఈ-కేవైసీ నమోదు ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ఈ-క్రాప్‌లో నమోదు చేయించుకున్న రైతుల నుంచి బయోమెట్రిక్‌ను సిబ్బంది సేకరిస్తున్నారు. 8లో ▸

న్యూస్‌రీల్

దెందులూరు పోలీస్‌స్టేషన్ తనిఖీ



దెందులూరు పోలీస్ స్టేషన్‌లో వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఐజీ అశోక్‌కుమార్

దెందులూరు: దెందులూరు పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఏలూరు డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, స్టేషన్ పరిస్థితుల్ని పరిశీలించారు. క్రైం రేట్ నివారణకు, ట్రాఫిక్, పెండింగ్ సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణలో దెందులూరు ఎస్‌ఐ ఐ.వీర్రాజు, స్టేషన్ సిబ్బంది విధి నిర్వహణ పట్ల డీఐజీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్పీ డీ.మేరిప్రశాంతి, డీఎస్పీ అశోక్‌కుమార్ గౌడ్, పెదవేగి సీఐ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్‌గా కే.శశిధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామీణ స్వయం శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల యువతకు ఉపాధి కల్పించే దిశగా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా వచ్చే వారం కంప్యూటర్ ట్యాలీ, ఎంఎస్ ఆఫీస్ కోర్సులతో పాటు బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. 19 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు మాత్రమే ఈ కోర్సుల్లో అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ముందుగా ఫోన్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని, అనంతరం నేరుగా తమ సంస్థ కార్యాలయంలో ప్రవేశం పొందాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు తమతో పాటు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలు, 3 కలర్ పాస్‌పోర్ట్ ఫొటోలు తీసుకురావాలని సూచించారు. ఇతర వివరాలకు 9502723561 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

8 లోపు ఈ-కేవైసీ చేయించుకోవాలి



అత్తిలి మండలం కంచుమర్రులో ఈ పంట నమోదు పరిశీలన

అత్తిలి: రైతులందరూ ఈ నెల 8లోగా ఈ-పంట, ఈకేవైసీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి జడ్.వెంకటేశ్వరరావు చెప్పారు. బుధవారం అత్తిలి మండలం కంచుమర్రు, స్కిన్నెరపురం గ్రామాలలో ఆయన పర్యటించి ఈ పంటను పరిశీలించారు. ఈకేవైసీ చేయించుకోవడం ద్వారా రైతులకు రైతు భరోసా, పీఎం కిసాన్, పంటనష్టపరిహారం, పంటల బీమా పథకాలు వర్తిస్తాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మండల వ్యవసాయశాఖ అధికారి టీకే రాజేష్ ఉన్నారు.

ఎయిడ్స్, టీబీ విభాగంలో పోస్టుల భర్తీ

ఏలూరు టౌన్: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ కంట్రోల్ అధికారి కార్యాలయం పరిధిలో పలు పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టామని, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసేందుకు ఈ నెల 9 వరకూ గడువు పెంచినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శర్మిష్ఠ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌హెచ్‌ఎం-ఎన్‌టీఈపీ స్కీంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ డీటీసీ భీమవరం- 1 పోస్టు, జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఏలూరు -1 పోస్టు, జిల్లా పీపీఎం కో ఆర్డినేటర్ భీమవరం -1 పోస్టు, సీనియర్ డీఆర్‌టీబీ సూపర్‌వైజర్ ఏలూరు- 1 పోస్టు, అక్కౌంటెంట్ భీమవరం -1 పోస్టు భర్తీ చేస్తామని తెలిపారు. ఈ నెల 9 తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

7న ఏలూరులో మినీ జాబ్ మేళా

ఏలూరు (టూటౌన్): జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, ఏపీ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ, సెట్‌వెల్, ఏపీఎస్ఎస్‌డీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 7న ఉదయం 10.30 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి సమీపంలోని ప్రభుత్వ డీఎల్‌టీసీ/ఐటీఐ కాలేజీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఉపాధి కల్పనా అధికారి సి.మధుభూషణరావు తెలిపారు. మరిన్ని వివరాలకు 88868 82032 నెంబరులో సంప్రదించాలన్నారు.

సొంతింటికి ముహూర్తం

- 9న గృహప్రవేశాలకు రంగం సిద్ధం
- జిల్లా స్థాయిలో దువ్వలో కార్యక్రమం
- జిల్లా వ్యాప్తంగా 25,319 ఇళ్లు పూర్తి
- వివిధ దశల్లో 46,719 ఇళ్లు



దువ్వలో జగనన్న లేఅవుట్

భీమవరం(ప్రకాశం చౌక్): ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించి వారి సొంతింటి కల నేరవేర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈనెల 9న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సామర్లకోటలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అదే సమయంలో పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా ఉన్న జగనన్న లేవుట్లలో కూడా గృహోత్సవాలు నిర్వహించనున్నారు.

దువ్వ లేవుట్‌లో కార్యక్రమం

9 తేదీన జిల్లాలోని తణుకు నియోజవర్గంలోని దువ్వ జగనన్న లేవుట్‌లో జిల్లాస్థాయి కార్యక్రమంగా మంత్రులు, కలెక్టర్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభిస్తారు. ఈ లేఅవుట్ 19.515 ఎకరాలు కాగా 731 ప్లాట్లు ఉన్నాయి. 682 మందికి ఇళ్లు మంజూరు చేశారు. అందులో 317 మంది ఇళ్లు నిర్మించుకున్నారు. మిగిలిన ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి.

జిల్లాలో 609 లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు

జిల్లాలో 609 లేవుట్లలో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. సొంత స్థలం కలిగిన వారు ప్రభుత్వం సాయంతో ఇళ్లు నిర్మించుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న ఇంటి రుణంతో కొందరు ఇల్లు నిర్మించుకుంటున్నారు. కొందరు ప్రభుత్వం ఇచ్చే రుణానికి కొంత సొమ్ము కలుపుకుని వారికి కావల్సిన విధంగా ఇల్లు నిర్మించుకుంటున్నారు. ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసుకుని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ఆకివీడు మండలం కుప్పనపూడిలో ఇళ్ల నిర్మాణాలు



దగ్గులూరు లేఅవుట్‌లో నిర్మించుకున్న ఇల్లు

25,319 ఇళ్లు పూర్తి : జిల్లాలో 1531.308 ఎకరాల్లో 609 లేవుట్లలో ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు 70,938 ఇళ్లు మంజూరు చేసింది. ఇంతవరకు 25,319 ఇళ్లు పూర్తికాగా సుమారు 24 వేలపైనే గృహప్రవేశాలు జరిగాయి.

వివిధ దశల్లో 36,719 ఇళ్లు : జిల్లా వ్యాప్తంగా శ్లాబ్, సన్‌షైన్ తదితర దశల్లో 36,719 ఇళ్లు ఉన్నాయి. వీటిలో బేస్‌మెంట్ లెవల్‌లో 33,354 ఇళ్లు, రూఫ్ లెవల్లో 2,135, స్లాబ్ లెవల్లో 1,159 ఇళ్లు ఉన్నాయి.

నియోజకవర్గాల వారీగా గృహోత్సవాలు

9న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గృహోత్సవాలు ప్రారంభిస్తున్న సందర్భంగా జిల్లాలోని నియోజకవర్గాల వారీగా జగనన్న లేఅవుట్లలో స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో గృహోత్సవాలు నిర్వహిస్తారు. గ్రామ, వార్డు సచివాలయ సెక్రటరీలు, ఆర్‌బీకే కేంద్రాల్లో ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకిస్తారు.

9న గృహ ప్రారంభోత్సవాలు



ఈనెల 9న దువ్వ లేవుట్‌లో గృహోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఈ లేవుట్‌లో జిల్లా స్థాయి కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా 609 లేవుట్లలో ఇళ్ల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. 25,319 ఇళ్ల నిర్మాణం పూర్తియ్యింది. వివిధ దశల్లో 36,719 వేల ఇళ్లు ఉన్నాయి. నిర్మాణం వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. లేవుట్‌ల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం.

– పి.ప్రశాంతి, జిల్లా కలెక్టర్

ఇప్పటివరకు మండలాల వారీ పూర్తయిన ఇళ్లు

మండలం	మంజూరైన ఇళ్లు	పూర్తయిన ఇళ్లు
ఆచంట	2,508	1,217
పెనుగొండ	3,528	1,245
పెనుమంట్ర	3,350	1,337
పోడూరు	2,832	1,276
భీమవరం	1,691	893
భీమవరం అర్బన్	3,266	300
వీరవాసరం	1,548	756
మొగల్తూరు	2,202	1,334
నర్సాపురం అర్బన్	4,841	435
నర్సాపురం	2,984	954
పాలకొల్లు	1,298	879
పాలకొల్లు అర్బన్	2,503	228
యలమంచిలి	2,914	1,362
పెంటపాడు	2,283	1,270
తాడేపల్లిగూడెం	3,062	1,902
తాడేపల్లిగూడెం అర్బన్	3,547	1,156
అత్తిలి	2,478	907
ఇరగవరం	2,563	1,231
తణుకు	4,175	1,249
తణుకు అర్బన్	6,118	724
ఆకివీడు అర్బన్	1,342	222
ఆకివీడు	2,278	582
కాళ్ల	1,040	761
పాలకోడేరు	2,080	873
ఉండి	2,889	1,252
గణపవరం	1,663	914

పక్కా ఇళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి



వేడంగి గ్రామంలో జగనన్న కాలనీని సందర్శిస్తున్న కలెక్టర్ పి.ప్రశాంతి

పోడూరు: జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మండలంలోని వేడంగి, కవిటం గ్రామాల్లో జగనన్న కాలనీలను బుధవారం ఆమె సందర్శించారు. ఇంకా నిర్మాణం పూర్తికాని ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్, సచివాలయ అధికారులను ఆదేశించారు. కాలనీలో రోడ్లపై నిలిచిపోయిన వర్షం నీటిని మళ్లించేలా ఇంకుడుగుంతలు తవ్వించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్‌లు చెల్లబోయిన శారద, సొసైటీ చైర్మన్‌లు కర్రి శ్రీనివాసరెడ్డి, కొప్రపాటి వీరాస్వామి, చుట్టుగుల్ల పూర్ణిమ, ఎంపీడీఓ డి.సుహాసిని, తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ మాజీ ఇన్‌చార్జ్ కలిదిండి గణపతిరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెందుర్తి చరణ్, పెందుర్తి మోజెస్, పడాల సత్యనారాయణరెడ్డి, మండలస్థాయి అధికారులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

రాష్ట్రంలోని పేద ప్రజలందరికి నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులో ఉంచడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కవిటంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె పరిశీలించారు. రోగులకు వైద్య పరీక్షల నిర్వహణ తీరు, క్రానికల్ డిసీజ్ కేసుల గుర్తింపు, ప్రజలకు ఎక్కువగా వస్తున్న ఆరోగ్య సమస్యలు తదితర అంశాలు ఆమె పరిశీలించారు. ఇంటింటికీ వలంటీర్లు, ఏఎన్‌ఎంలు ఆరోగ్య సర్వే నిర్వహించడంతో పాటు గ్రామ సచివాలయ పరిధిలో సీడీఎస్సీడీ సర్వే ఆధారంగా రోగులను గుర్తించి ఏ ఒక్కరూ వైద్యసేవలకు దూరం కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అనారోగ్యానికి గురైన రోగులు అధికంగా డబ్బులు ఖర్చు చేసి పేద కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకూడదనే సంకల్పంతో సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

పశు పోషణలో రుణ సహకారం



సమావేశంలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: పశు సంపదను పెంచిపోషించడమే కాకుండా పశు పోషణ ద్వారా రైతుల్ని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు నెక్ కల్యాణమండపంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జాతీయ లైవ్ స్టాక్ మిషన్ జిల్లా స్థాయి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా ఆర్థిక పురోగతి కోసం జాతీయ లైవ్ స్టాక్ మిషన్ నిధులతో 2021–22 నుంచి 2025–26 కాలపరిమితిలో మేకలు, గొర్రెలు, పందులు, గేదెల వంటి పశుసంపదతోపాటు పెరటి కోళ్లను సైతం పెంచి పోషించేలా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వివిధ కేటగిరీల్లో యూనిట్లను ఏర్పాటుచేసి సబ్సిడీ రుణాల ద్వారా అధికశాతం పశు సంపదను పోషించేలా రైతులను కూడగడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 91 మందికి ఒక్కో వ్యక్తికి రూ.కోటి చొప్పున ఇప్పటివరకు రూ.91 కోట్ల సబ్సిడీ రుణాలు అందచేసినట్లు వివరించారు. గోదావరి జిల్లాలు పశుపోషణకు ఎంతో ఆమోదయోగ్యంగా ఉంటాయని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్‌రెడ్డి అన్నారు. గేదెలు, పెరటి కోళ్ల వంటి పశు, జీవ సంపదపై రైతుకు అధిక ఆదాయం వస్తుందని చెప్పారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్‌కు సంబంధించిన కరపత్రాలను మంత్రి కారుమూరి చేతులమీదుగా ఆవిష్కరించారు. రాష్ట్ర పశుసంవర్థక శాఖ డైరెక్టర్ ఆర్.అమరేంద్రకుమార్, వ్యవసాయ మండలి అధ్యక్షులు కైగాల శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖపట్నంలోని స్మైల్ సంస్థలో రెండురోజులపాటు శిక్షణనిచ్చి రుణం మంజూరు ద్వారా పశుసంపదతో వ్యాపారశైలిలో ఎలా ముందుకు వెళ్లాలనేది తెలియచేస్తామని అన్నారు. కార్యక్రమంలో తణుకు, పెంటపాడు ఎంపీపీలు ఆర్.ధనరాజు, దాసరి హైమావతి, జిల్లా ఎల్‌డీఎం ఎ.నాగేంద్రప్రసాద్, జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ కె.మురళికృష్ణ, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

వైద్యుల సహకారం అవసరం

భీమవరం (ప్రకాశంచౌక్): ఆరోగ్య సురక్ష శిబిరాలకు వైద్యుల సహకారం ఎంతో అవసరమని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ పి.ప్రశాంతి ఆరోగ్య సురక్ష క్యాంపుల నిర్వహణ, సేవలపై ఐఎంఏ ప్రతినిధులు, వైద్య శాఖ అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య శిబిరాలకు ప్రత్యేక వైద్య నిపుణుల సహకారం అవసరమన్నారు. ఈ విషయమై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యులను సమకూర్చాలని కోరారు. సెప్టెంబర్ 30న జిల్లాలో జగనన్న ఆరోగ్య శిబిరాలు ప్రారంభించి వైద్య సహాయం అందిస్తున్నామన్నారు. ఇంతవరకు జిల్లాలో 66 క్యాంపులు నిర్వహించి సుమారు 24 వేల మందికి వైద్య సాయం అందించామన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏఎన్‌ఎం, ఆశా వర్కర్, వలంటీర్లు తాము జరిపిన సర్వే ప్రకారం వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు తరలించి చికిత్స అందించేలా మరింత కృషి చేయాలన్నారు. ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు అందించి ఆరోగ్యకర సమాజానికి కృషి చేస్తుందని వైద్యాధికారులు, సిబ్బంది ఎంతో బాధ్యతగా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. క్రానికల్ డిసీజ్ కేసులు గుర్తించారా? ఎక్కువగా ఏ ఏ జబ్బుతో రోగులు శిబిరానికి వస్తున్నారని వైద్యులను ప్రశ్నించగా సీజనల్ వ్యాధులపై అధికంగా కేసులు నమోదవుతున్నాయని కలెక్టర్‌కు తెలిపారు. ఆరోగ్య శ్రీ క్రింద అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ఆసుపత్రులపై శిబిరానికి వచ్చే రోగులకు అవగాహన కల్పించాలని సూచించారు.

జగన్ పాలన దేశానికే ఆదర్శం

సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం సదస్సులో వక్తలు





సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం సదస్సుకు హాజరైన ప్రజలు, మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని.. ఇక్కడి పథకాలపై అధ్యయనం చేయడానికి ఇతర రాష్ట్రాల వారు వస్తున్నారని సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం అనే అంశంపై నిర్వహించిన సదస్సులో వక్తలు అభిప్రాయపడ్డారు. అవర్ స్టేట్ అవర్ లీడర్ వైఎస్ఆర్ ఇంటలెక్చువల్ ఫోరం, సీఆర్ మీడియా అకాడమీ గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలోని బలుసులమ్మ కల్యాణమండపంలో బుధవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో తిరిగి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డినే ప్రజలు చూడాలనుకుంటున్నారని.. విశ్వసనీయతకు చిరునామాగా జగన్ నిలిచారని, వాస్తవాలు మార్చి, వక్రప్రచారానికి దిగే ప్రతిపక్షాలను ప్రజలు పట్టించుకొనే స్థితిలో లేరని పేర్కొన్నారు.

డిప్యూటీ సీఎం, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఏపీ అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసు, తెలుగు, సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి, రాష్ట్ర గ్రంథాలయ కమిటీ చైర్మన్ మండపాటి శేషగిరిరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సదస్సును వైఎస్సార్‌సీపీ యువనేత కొట్టు విశాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ.. మాటపై నిలబడి ఇచ్చిన హామీలు నేరవేర్చే కుటుంబం నుంచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వచ్చారు. ఒక మంచి ఆలోచనతో, సంక్షేమ పాలనకు కట్టుబడి ప్రజా పక్షాన సీఎం నిలబడ్డారన్నారు. సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల బాధలు తెలుసుకొని సామాజిక న్యాయం, విద్య, వైద్య, వ్యవసాయం, మహిళా సాధికారతకు పాలనలో పెద్దపీట వేశారని.. మంత్రివర్గ కూర్పులో సామాజిక న్యాయం ప్రధానిని కూడా ఆశ్చర్యపడేలా చేసిందన్నారు. గడపగడపకు పేరుతో ప్రజల దగ్గరకు వెళ్లే ధైర్యం జగన్ పాలనలో పాలకులకు వచ్చిందన్నారు. ప్రతిపక్షాలు అవగాహన రాహిత్యంతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని.. జైలులో ఉన్న వ్యక్తికి సాష్టాంగ నమస్కారం చేసి, ఆ పార్టీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళతామని చెబుతున్న జనసేన నాయకుడి వైఖరి మెడకు రాయి కట్టుకొని గోదారిలో దూకినట్టుగా ఉందన్నారు. కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్టుపై కొవ్వూరి త్రినాథరెడ్డి, మహిళా సాధికారతపై గిరిజ, రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనపై రత్నాకర్, సుపరిపాలనపై జయకర్, జీఎస్‌టీ విధానంపై చాంబర్ అధ్యక్షుడు ఈతకోట తాతాజీ, విద్యార్థులకు అందుతున్న ప్రయోజనాలపై విద్యార్థులు విష్ణువర్ధన్, సూర్యలు వివరించారు. మంత్రి కొట్టు విజన్ గురించి న్యాయవాది శిరిగినీడి విజయకృష్ణలు వివరించారు. డిజిటల్ ఎడ్యుకేషన్‌పై రత్నరాజు మాట్లాడారు. జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, ముప్పిడి సంపత్‌కుమార్, గ్రంధి సత్యనారాయణ, మునిసిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్ పాల్గొన్నారు.

జగన్‌ది సుపరిపాలన



హామీలు ఇచ్చారు వీటిని అమలు చేయగలరా అనే అనుమానాలను పటాపంచలు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే. జగన్‌ది సుపరిపాలన. గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థలు ప్రజలకు మేలు చేస్తున్నాయి. వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లు, ఆర్‌బీకెలు అభివృద్ధిలో భాగమే. పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం అమలు చేస్తున్నారు. 15 వేల మందికి ఉపాధి కల్పించేందుకు విశాఖలో డాటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు. నిన్నటికి, నేటికి తేడా ఉందా లేదా అనే విషయాన్ని విశ్లేషించుకోవాలి. అత్యధిక సంస్కరణలు తీసుకొచ్చిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి. అద్భుతపాలన సాగుతుంటే ఈనాడు, ఆంధ్రజ్యోతి పచ్చి అబద్ధాలు రాస్తున్నాయి. పేద, అట్టడుగు వర్గాలకు సంక్షేమం అందుతుంది.

– కొమ్మినేని శ్రీనివాసరావు, ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్

నెగెటివ్ ప్రచారం తిప్పికొట్టాలి



పాలన అంటే ఇంకుడు గుంటలు, నీరు చెట్టు, పనికి ఆహారం అన్నట్టుగా సాగిన చంద్రబాబు పాలన కంటే భిన్నంగా జగన్ పాలన సాగుతోంది. పాలనపై నెగెటివ్ ప్రచారం ఖండించాలి. 113కు పైగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ఏపీకే దక్కుతుంది. ఆహార ధాన్యాలు, నూనె గింజలు, పండ్లు, కూరగాయల ఎగుమతిలో రాష్ట్రం అగ్రగామిగా ఉంది. 1923లో విశాఖలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారు. ఒకేసారి 17 మెడికల్ కళాశాలలు, 58 వేల మంది సిబ్బందిని భర్తీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే. పాలనను ఇంటి వరకు చేరువ చేసిన ఖ్యాతి జగన్‌దే. నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో కరువు మండలం లేదు.

– ఎంవీఎస్.నాగిరెడ్డి, ఏపీ అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్

అల్లుడి బాగోతం అత్తే చెప్పాలి



అల్లుడి బాగోతం (చంద్రబాబుది) అత్తే చెప్పాలి. ఎవరో చేసిన పనులను తన ఖాతాలో వేసుకొనే బుద్ధి చంద్రబాబుది. ప్రపంచ స్థాయి ఖ్యాతి జగన్ సారథ్యంలో రాష్ట్రానికి దక్కింది. మనసుతో ఆలోచించి పథకాలు అమలు చేసే ఒకే ఒక్క సీఎం చరిత్రలో జగన్ ఒక్కరే. ఆయన చల్లిన విత్తనాలకు మొలకలు వస్తున్నాయి. గుడిసెల్లో ఉండే విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందుతుంది. ఒక తండ్రిలా, అన్నలా. కొడుకులా పథకాలను అమలు చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో 175కు 175 సీట్లు ఖాయం.

– నందమూరి లక్ష్మీపార్వతి, తెలుగు, సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్

పేదల ఆత్మగౌరవం పెరిగింది

పేద ప్రజల ఆత్మగౌరవం జగన్ పాలనలో పెరిగింది. జగన్ పాలన జీవితాంతం అవసరం. అంబేడ్కర్ విధానాన్ని ఆత్మగౌరవ నినాదాన్ని నిజం చేసిన వ్యక్తి జగన్. ఇలాంటి వ్యవస్థను నిర్మించడానికి జగన్ కృషి చేశారు.

– మండపాటి శేషగిరిరావు, ఏపి గ్రంథాలయ కమిటీ చైర్మన్

క్లుప్తంగా

అంబేడ్కర్‌పై పవన్ వ్యాఖ్యలు సరికాదు



తుందుర్రులో అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న దళిత నాయకులు

భీమవరం అర్బన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు విరమించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్‌కుమార్ డిమాండ్ చేశారు. భీమవరం మండలంలోని తుందుర్రు గ్రామంలో బుధవారం దళిత ఐక్య వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్‌కుమార్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ సిఫార్సుతో బీఆర్ అంబేడ్కర్‌కు డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ పదవి వచ్చిందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించడం దళితులను అవమానించడమేనన్నారు. పవన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై విమర్శలు చేస్తే దళిత ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ ధర్నాలో మద్దా ఆహరోన్, తోటే రాజు, విప్పర్తి, కిరణ్, బి.సామ్యేయేల్, పి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



పెంటపాడు: ప్రత్తిపాడులో ఆరోగ్య శిబిరం వద్ద ప్రజలు



నరసాపురం రూరల్ : లక్ష్మణేశ్వరంలో మెడికల్ కిట్ అందిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



వీరవాసరం : గవరపాలెంలో వృద్ధురాలి సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ప్రజారోగ్యానికి భరోసా



భీమడోలు : చిన్నపిల్లలను పరిశీలిస్తున్న వైద్యురాలు

ప్రజారోగ్యమే పరమావధిగా.. రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య శిబిరాలను బుధవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. వేలాది మందికి ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు శిబిరాల నిర్వహణను పర్యవేక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్



నూజివీడు : ఆగిరిపల్లిలో వైద్య కిట్లు అందిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



ముదినేపల్లి రూరల్ : అల్లూరులో వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు



జంగారెడ్డిగూడెం : కంటి పరీక్షల వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎలీజా



ఏలూరు టౌన్: 13వ డివిజన్‌లో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న అధికారులు

● గడపగడపకు సంక్షేమం



తాడేపల్లిగూడెం రూరల్ : ఇటుకులగుంట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

విద్యుదాఘాతానికి గురై యువకుడి మృతి



శీలం ప్రభాకర్ (ఫైల్)

ఆకివీడు: ఇల్లు ఖాళీ చేస్తున్న స్నేహితుడి ఇంట్లో ఇన్వర్టర్ తీసే ప్రయత్నంలో విద్యుదాఘాతానికి గురై ఓ యువకుడు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన శీలం ప్రభాకర్ (29) ఏలూరు జిల్లా గణపవరం గ్రామంలోని ఐఫీడ్ సంస్థలో టెక్నీషియన్‌గా పనిచేస్తూ అక్కడే ఉంటున్నాడు. రెండు రోజుల క్రితం దైవ దర్శనానికి వెళ్లి తిరిగి రాగా, బుధవారం ఆకివీడులోని స్నేహితుడికి ప్రసాదం ఇచ్చేందుకు అతని ఇంటికి వెళ్లాడు. అదే సమయంలో స్నేహితుడు ఇల్లు ఖాళీ చేస్తుండగా అతనికి సహకరిస్తూ ఇన్వర్టర్‌ను తీసే ప్రయత్నం చేయగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. స్నేహితుడు వెంటనే అంబులెన్స్‌లో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లే సరికి అప్పటికే ప్రభాకర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని సెక్యూరిటీ గార్డు మృతి



రవికుమార్ మృతదేహం

భీమవరం అర్బన్: రొయ్యల కంటెయినర్ వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. దిరుసుమర్రుకు చెందిన వర్దనపు రాజ్‌కుమార్ (40) యనమదుర్రు గ్రామంలోని ఓ ప్రైవేట్ ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. బుధవారం ప్రాసెసింగ్ యూనిట్‌లో రొయ్యల కంటెయినర్ డ్రైవర్ లారీని రివర్స్ చేస్తుండగా వెనుక ఉన్న రాజ్‌కుమార్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రవికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

స్వదేశంలో పునరావాస కేంద్రానికి టీబీ బాధితురాలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లిన ఓ మహిళకు టీబీ సోకగా, అక్కడ చికిత్స పొందుతూ స్వదేశంలో వైద్యం కోసం అర్జీ పెట్టుకుంది. దీంతో అక్కడి అధికారులు అందించిన సమాచారంతో బుధవారం ఏలూరులోని ఓ రిహాబిలిటేషన్ సెంటర్‌కు ఆమెను తరలించారు. వివరాలిలా ఉన్నాయి. ఏలూరు జిల్లాకు చెందిన ఎమ్.మణెమ్మ అనే మహిళ గత ఏడాది సెప్టెంబర్‌లో ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లింది. డిసెంబర్‌లో ఆమెకు టీబీ సోకినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో తాను స్వదేశానికి వెళ్లేందుకు అనుమతించాలని అధికారులకు అర్జీ పెట్టుకుంది. ఆమె స్వదేశానికి వెళ్లేందుకు వీల్ చైర్ ద్వారా ఒక నర్సు సహాయంతో ప్రయాణం చేయవచ్చని అక్కడి వైద్యులు సూచించారు. దీంతో ఈఏఐ మణెమ్మను స్వదేశం పంపడానికి వివరాలు అడుగగా ఆమెకు ఎవరూ లేరని తెలుసుకుని స్వదేశంలో చికిత్స పొందే హెల్త్ కేర్ సెంటర్ వివరాలు తెలియజేస్తే తమ దేశం నుంచి ఆమెను పంపడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని ఏపీఎన్ఆర్టీఎస్ ప్రెసిడెంట్ వెంకట్ ఎస్.మేడపాటిని కోరింది. ఏపీఎన్ఆర్టీఎస్ ఈ విషయాన్ని ఏలూరు కలెక్టరేట్‌కు తెలియజేయగా, సెయింట్ ఆన్స్ లయోలా ప్రేమ్ నివాస్ రిహాబిలిటేషన్ సెంటర్లో ఉండడానికి అనుమతిస్తూ లేఖను ఇ–మెయిల్ ద్వారా ఏపీఎన్ఆర్టీఎస్‌కు కలెక్టరేట్ అధికారులు పంపారు. ఈ విషయాన్ని ఏపీఎన్ఆర్టీఎస్ ఈఏఐ దుబాయ్ వారికి తెలిపింది. దీంతో ఈఏఐ హైదరాబాద్ ఎయిర్ పోర్ట్‌కు విమాన టికెట్ బుక్ చేసి, ఈ నెల 3వ తేదీన మణెమ్మకు తోడుగా ఒక నర్స్‌ను పంపారు. వారిని రిసీవ్ చేసుకున్న మహిళా ఏఎస్ఐ, వైద్యాధికారి సురక్షితంగా ఏలూరులోని రిహాబిలిటేషన్ సెంటర్‌కు చేర్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.విజయలక్ష్మి, డీఆర్వో మూర్తి, ఈఏఐ దుబాయ్ ప్రతినిధులకు ఏపీఎన్ఆర్టీఎస్ కృతజ్ఞతలు తెలిపింది.



ఎయిర్‌పోర్టులో మణెమ్మను రిసీవ్ చేసుకుంటున్న ఏఎస్ఐ, వైద్య అధికారి

తెలంగాణ రేషన్ బియ్యం పట్టివేత



రేషన్ బియ్యాన్ని పట్టుకున్న అధికారులు

టి.నరసాపురం: లారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని టి.నరసాపురం పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్సై బి.సురేంద్రకుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం నుంచి రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు స్థానిక జెడ్పీ హైస్కూల్ జంక్షన్ వద్ద కామవరపుకోట సీఎస్‌డీటీ మొహిద్దీన్‌తో కలిసి తనిఖీలు నిర్వహించామన్నారు. తనిఖీల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన పీడీఎస్ బియ్యాన్ని సిద్దిపేట మండలం ఇందిరానగర్‌కు చెందిన మహ్మద్ జమాలుద్దీన్, అయిత కృష్ణ లారీలో తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. 20 టన్నుల రేషన్ బియ్యంతో పాటు లారీని స్వాధీనం చేసున్నామని, సీఎస్‌డీటీ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

త్వరలో వర్సిటీ స్థాయికి 'స్వర్ణాంధ్ర'



విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌ను అందిస్తున్న చీఫ్ విప్ ముదునూరి

నరసాపురం రూరల్: సీతారామపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల 23 ఏళ్ల క్రితం మొదలైన ప్రస్థానం ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో యూనివర్సిటీ స్థాయికి చేరుకునేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం సీతారామపురం స్వర్ణాంధ్ర కళాశాలలో బుధవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్‌డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వర్ణాంధ్రలో చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాల్లో ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలతోపాటు, ఆక్వా యూనివర్సిటీ, మెడికల్ యూనిర్సిటీ ఈ ప్రాంతానికి రాకతో నరసాపురం ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్‌గా మారనుందన్నారు. ఈ ఏడాది ఇంజనీరింగ్‌లో 87 శాతం, పీజీలో 99 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు విద్యతోపాటు స్కిల్ కూడా పెంపొందించుకోవాలన్నారు. ఎనిమిది విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్‌ను, విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను చీఫ్ విప్ ప్రసాదరాజు, జేఎన్‌టీయూ కాకినాడ వైస్ ఛాన్సలర్ జీవీఆర్‌పీ ప్రసాదరాజు, నాస్కాం వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ శ్రీనివాసన్ చేతుల మీదుగా అందజేశారు. కళాశాల చైర్మన్ కొండవీటి సత్యనారాయణ, ట్రెజరర్ వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అద్దాల శ్రీహరి, ప్రిన్సిపాల్స్ సురేష్‌కుమార్, పండరీనాథ్ పాల్గొన్నారు.

సుపారీ గ్యాంగ్‌లో ఇద్దరి అరెస్ట్?

ఏలూరు టౌన్: ఏలూరులో సుపారీ గ్యాంగ్ సెటిల్‌మెంట్ వ్యవహారం వెలుగులోకి రావడంతో నగరంలో గన్‌కల్చర్‌పై ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఆర్ఆర్‌పేటలోని ఓ హోటల్‌లో ఒక వ్యక్తిని నిర్బంధించి, చిత్రహింసలకు గురిచేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈ కేసును సీరియస్‌గా తీసుకున్నారు. రియల్టర్ కాంతారావును నిర్బంధించిన ఈ కేసులో సుపారీ గ్యాంగ్‌లోని ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మరో ఇద్దరి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి.

బుల్లెట్ షెల్స్ లభ్యం?

రియల్టర్ కాంతారావును సుపారీ గ్యాంగ్ రాత్రివేళ నిర్మానుష్య ప్రాంతానికి బలవంతంగా తీసుకువెళ్లి తలపై ముగ్గురు తుపాకీలు గురిపెట్టగా, ఇద్దరు తుపాకీలను గాల్లో పేల్చినట్లు సమాచారం. ఈ బుల్లెట్ షెల్స్‌ను సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. 9 ఎంఎం పిస్టల్‌తో బాధితుడిని బెదిరించారని, వాటికి సంబంధించిన షెల్స్ దొరికాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, నగరంలోని ఒక హోటల్‌లో రూమ్ తీసుకుని సెటిల్‌మెంట్ చేసేంత ధైర్యం వినయ్‌రెడ్డి, సతీష్‌రాజుకు ఉందా ? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వీరికి అండగా ఉంటూ సెటిల్‌మెంట్ చేసేందుకు ఒప్పందం చేసుకున్నది ఎవరనే కోణంలో పోలీసులు వివరాలు ఆరా తీస్తున్నారు. బాధితుడిని చిత్రహింసలకు గురిచేస్తూ వీడియోను ఎవరికి చూపించారనే విషయంపై పోలీసులు ఫోకస్ చేశారు. హోటల్‌లోని సీసీ టీవీ ఫుటేజీను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

చురుగ్గా ఈ-కేవైసీ నమోదు

- ఇప్పటికే 72 శాతం పూర్తయిన ప్రక్రియ
- ఈ నెల 8వ తేదీతో ముగియనున్న గడువు
- ఖరీఫ్ సీజన్‌లో 97 శాతం మేర ఈ-క్రాప్
- జిల్లాలో 2.12 లక్షల ఎకరాల్లో వరి సాగు



పాలకోడేరులో రైతులతో ఈకేవైసీ చేయిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: జిల్లాలో ఖరీఫ్ సీజన్ ముగుస్తున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ-కేవైసీ నమోదు ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ఇప్పటికే ఈ-క్రాప్‌లో పంట వివరాలు నమోదు చేయించుకున్న రైతుల నుంచి బయోమెట్రిక్‌ను సిబ్బంది సేకరిస్తున్నారు. ఈ ఏడాది వాతావరణం అనుకూలించి సార్వా వరి పైరు ఏపుగా పెరిగి పంట ఆశాజనకంగా ఉంది. ఇప్పటికే జిల్లాలోని కొన్నిచోట్ల పంట మాసూళ్లు ప్రారంభం కావడంతో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. రైతులకు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర నేరుగా రైతు బ్యాంకు ఖాతాలకు జమ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తోంది. జిల్లాలో ప్రస్తుత సార్వా సీజన్‌లో సుమారు 2.12 లక్షల ఎకరాల్లో నాట్లు వేశారు. తాడేపల్లిగూడెం ప్రాంతంలో ఇప్పటికే మాసూళ్లు ప్రారంభం కాగా కొట్టుపాట్లు పట్టుబడిలో ఎకరాకు సుమారు 40 బస్తాల వరకు దిగుబడి వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

ధాన్యం అమ్మకానికి ఈకేవైసీ ఎంతో అవసరం

ఆరుగాలం కష్టించి రైతులు పండించిన ధాన్యాన్ని అమ్మకం చేయాలంటే ఈ-క్రాప్, ఈకేవైసీ నమోదు తప్పనిసరి. రైతులు నాట్లు వేసిన నాటి నుంచి వ్యవసాయ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో ఈ-క్రాప్ నమోదు ప్రారంభించగా ఇప్పటివరకు దాదాపు 2,05,530 ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు పూర్తి అయింది. దీని ద్వారా జిల్లాలో ఎన్ని ఎకరాల్లో ఏ పంట పండిస్తున్నారు. పండించిన పంటకు మార్కెట్ ఏవిధంగా కల్పించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ క్రాప్ నమోదు వల్ల రైతులకు పండించిన పంట అమ్మకోడానికే కాక ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పంటల బీమా, రుణాల మంజూరు, ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ వంటివి పొందేందుకు అవకాశం ఉంటుంది. రైతులు పండించిన ధాన్యం ఆర్‌బీకేల ద్వారా విక్రయించిన వెంటనే రైతులకు అందాల్సిన సొమ్మును ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు.

ఈనెల 8వ తేది వరకు ఈకేవైసీ నమోదు

జిల్లాలోని అన్ని ఆర్‌బీకే కేంద్రాల్లో ఈ-కేవైసీ నమోదు చేస్తున్నారు. జిల్లాలో సుమారు 2.11 లక్షల ఎకరాల్లో సుమారు 1.14 లక్షల మంది రైతులు సార్వా నాట్లు వేశారు. నాట్లు వేసిన విస్తీర్ణం మొత్తం ఈకేవైసీ చేయించాల్సి ఉంటుంది. అయితే ఇప్పటివరకు 72 శాతం మేరకు ఈ-కేవైసీ పూర్తి అయింది. మిగిలిన మొత్తాన్ని ఈనెల 8వ తేదీ లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ-క్రాప్ నమోదు చేయించిన రైతులంతా తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకుంటేనే ప్రయోజనాలు అందుతాయి.

త్వరితగతిన పూర్తి చేయాలి



జిల్లాలో ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులంతా తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలి. జిల్లాలోని 20 మండలాల్లో 2,11,500 ఎకరాల్లో వరినాట్లు వేయగా 97 శాతం మేర ఈ-క్రాప్ పూర్తయింది. ఈ-కేవైసీ మాత్రం 72 శాతమే జరిగింది. అందువల్ల మిగిలిన రైతులంతా శనివారంలోగా ఈ-కేవైసీ పూర్తి చేయించుకుంటే ప్రయోజనం ఉంటుంది.

– జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, భీమవరం

క్లుప్తంగా

ఘనంగా అన్న సమారాధన



తణుకులో అన్న సమారాధనలో పాల్గొన్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: గణపతి నవరాత్రి ముగింపు కార్యక్రమంలో భాగంగా తణుకు రైల్వే స్టేషన్ రోడ్డులో లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. మాంటిస్సోరీ స్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ఈ అన్న సమారాధనలో పాల్గొన్న మంత్రి కారుమూరి స్వయంగా భక్తులకు ఆహార పదార్థాలను వడ్డించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, మాంటిస్సోరీ స్కూల్ డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు, మంజరి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏలూరు వెళ్లి పింఛన్ అందజేసి..



ఏలూరు ఆశ్రం హస్పిటల్‌లో పింఛన్ అందజేస్తున్న వలంటీర్ వెంకటలక్ష్మి

ఇరగవరం: వలంటీర్లు వృత్తిలో ఉత్సాహంగా పని చేస్తూ ఆపదలో ఉన్న పింఛన్ దారులకు మేమున్నాం అంటూ భరోసా కల్పిస్తూ జిల్లాలు దాటి వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారు. మండలం ఓగిడి గ్రామంలో సుశీల అనే మహిళ అనారోగ్య కారణాలతో ఏలూరు ఆశ్రం ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న వలంటీర్ గోగు వెంకట లక్ష్మి తన సొంత ఖర్చులతో ఏలూరు వెళ్లి బాధితురాలికి పింఛన్ అందజేసింది. దీంతో సుశీల కుటుంబ సభ్యు లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వలంటీర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మీపార్వతికి పుష్పగుచ్ఛం ఇచ్చిన చీకటిమిల్లి

తాడేపల్లిగూడెం (టీఓసీ): తెలుగు అకాడమి చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి బుధవారం తాడేపల్లిగూడెం విచ్చేశారు. పట్టణంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిమిల్లి మంగరాజు లక్ష్మీపార్వతిని గౌరప్రదంగా కలిసిన మంగరాజు పుష్పగుచ్ఛం ఆమెకు అందజేశారు. మాల మహానాడు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

వైభవంగా గణనాథుని ఊరేగింపు



తాడేపల్లిగూడెం పట్టణంలో భారీ గణనాథుడిని ఊరేగిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: పట్టణంలోని వానపల్లిగూడెం వై.జంక్షన్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడిని బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా ఊరేగించారు. దాదాపు 16 రోజుల పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉంచి, పురవీధుల్లో ఊరేగించారు. కాళికా నృత్యాలు, కేరళ వాయిద్యాల మధ్య ఊరేగింపు వైభవంగా సాగింది. యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని గోదావరి ఏలూరు కాలువలో నిమజ్జనం చేశారు.

నేడు అత్తిలిలో మంత్రి కారుమూరి పర్యటన

అత్తిలి: పాలి గ్రామంలో గురువారం ఉదయం జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు హాజరౌతారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ తెలిపారు. అనంతరం అత్తిలి శాఖా గ్రంథాలయం వద్ద వైఎస్సార్‌సీపీ అత్తిలి పట్టణ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్‌ను మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రారంభిస్తారని చెప్పారు. పార్టీనాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

పెంటపాడు: మండలంలో గుర్తుతెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో ఒకవ్యక్తికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పెంటపాడు ఎస్సై డి. హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం..ఆకుతీగపాడుకు చెందిన శిరివరపు శివకుమార్ ఈనెల 1న రాత్రి స్వగ్రామం నుంచి గూడెం వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో భరోసా

గ్రామాల్లో జగనన్న సురక్ష వైద్య శిబిరాలు ప్రారంభం



పెంటపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి పోటెత్తిన ప్రజలు



అత్తిలి: బల్లిపాడులో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



పెంటపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ



తాడేపల్లిగూడెం రూరల్: దండగర్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



ఇరగవరం: కాకిలేరులో జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పెంటపాడు: జగనన్న ఆరోగ్యసురక్షతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సురక్ష లభిస్తుందని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రత్తిపాడు సచివాలయం వద్ద బుధవారం పార్టీ సీనియర్ నాయకులు వీర్ల గోవింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. నిపుణులైన వైద్యులతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. జగనన్న ఉచిత వైద్యసేవల ద్వారా ప్రజల కష్టాలను తీర్చుతున్న ఏకైన నాయకుడన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని జల్లెడ పట్టి ప్రతి గడప వద్ద ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి ఒక్క రూపాయి బారం లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతీ గ్రామంలో ఈ సేవల పట్ల ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారన్నారు. వీర్ల గోవింద్ మాట్లాడుతూ వేలరూపాయల ఖర్చుతో అందలేని వైద్యం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా అందుతోందన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులను ప్రత్యేకంగా అభినందించారు. వైద్యాధికారి తోట రాజేష్, ముదునూరు వైద్యాధికారి డాక్టర్ పూజిత, ప్రత్యేక వైద్యులు కె. వంశీ, పి. నవీన్ వచ్చిన రోగులకు పలు రకాల వైద్యపరీక్షలు చేశారు. ఈ శిబిరంలో పార్టీ యువనాయకుడు వీర్ల వెంకటేష్, వీర్ల ధనరాజు, కామిశెట్టి సత్యనారాయణ, జవ్వాదిశేషగిరి, వై. జంక్షన్ దుర్గమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ సైపురెడ్డి రాంబాబు, ముదునూరు, పెంటపాడు పీహెచ్‌సీలకు చెందిన వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలతో పాటు, ఎంపీడీవో సీహెచ్. బాలాజీ, ప్రత్తిపాడు గ్రామ కార్యదర్శి చక్రవర్తి, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు, పెంటపాడు, ముదునూరు ఆరోగ్యసిబ్బంది, ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు, పారామెడికల్ సిబ్బంది, ఐసీడీఎస్ సీడీపీవో, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

గ్రామంలోనే ఉన్నతమైన వైద్యం

తాడేపల్లిగూడెం రూరల్: గ్రామంలోనే ఉన్నతమైన వైద్యం అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని దండగర్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఆంజనేయులు మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా ఎన్నో రకాల వ్యాధులకు వైద్యం అందించారన్నారు. నేడు ఆయన తనయుడు మూడు వేలకు పైగా వ్యాధులకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. గతంలో సుదూర ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో అందే వైద్యం నేడు గ్రామ స్థాయిలోనే అందిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. 10న వెంకట్రామన్నగూడెం, 30న మాధవరం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కార్పొరేట్ స్థాయి వైద్యంతో పాటు మందులు ఉచితంగా అందించనున్నట్టు తెలిపారు. అనంతరం 370మందికి వైద్యులు వీరవెంకటేష్, సూర్యసుభాషి, గౌతమి, సింధూ తదితరులు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పిల్లా వెంకటరామారావు (రాంబాబు), దండే కనకబాబు, ఎమ్పీటీసీ వీరమళ్ళ వెంకన్న, ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, ఎంఈవో-2 పీఎంకే జ్యోతి, హెచ్‌ఎం సీహెచ్.చంద్రశేఖర్, సచివాలయ కార్యదర్శి అంకం శ్రీరామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.బేబి, ఎంఎల్‌హెచ్‌పీలు వీ.రామతారకం, వి.రూత్, పి.రవికుమార్, కే.బాబ్జీ, హెచ్‌వీ సీహెచ్.శిరోమణి, ఫార్మాసిస్ట్ అప్పన్న, హెల్త్ అసిస్టెంట్‌లు వివి.రాజు, వివి.భాస్కరరావు, ఏఎన్‌ఎంలు సుభాషిణి, భాగ్యకుమారి, వనుములమ్మ, ఆశాలు ఎ.వెంకటలక్ష్మి, ఎం.చంద్రకళ, రామచంద్రిక, ఎం.చంద్రకళ, కాళ్ళ లీలా రామతులసీ, డి.శాంతి, నాయకులు యాతం సత్యనారాయణ (పెద్దోడు), ములగాల గంగారావు, గట్టిం సత్యనారాయణ, సత్తి శివ, దండే చినగోతియ్య, దాకే పండియ్య తదితరులు పాల్గొన్నారు.

కొమరవరంలో...

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలందరికీ కార్పొరేట్ వైద్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని మండల సచివాలయాల కన్వీనర్ కరిబండి రాజేష్ చెప్పారు. బుధవారం తణుకు రూరల్ మండలం కొమరవరం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈశిబిరంలో మొత్తం 314 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీవో కే కిరణ్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో మహాలక్ష్మీ చెరువు సర్పంచ్ పాలా శ్రీను, వైద్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ వెంకట లక్ష్మీ, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా నాణ్యమైన వైద్యసేవలు

అత్తిలి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అనారోగ్య సమస్యలను గుర్తించి, వారికి సకాలంలో నాణ్యమైన వైద్యసేవలు అందజేస్తున్నారని సర్పంచ్ కశిరెడ్డి బాలలక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం అత్తిలి మండలం బల్లిపాడు గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ బాలాజీ మాట్లాడుతూ ప్రజలకు వైద్యసేవలు మరింత చేరువ చేసేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ప్రజల అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి వారికి మెరుగైన వైద్య అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. 7 రకాల వైద్యపరీక్షలు చేసి, వ్యాధిని గుర్తించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజిషియన్ ద్వారా నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. దీనితో పాటు జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా మరింత మెరుగైన ఆరోగ్యసేవలు గ్రామస్థాయిలో ప్రతీ ఒక్కరికి అందాలనే ఉద్దేశ్యంతో ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మొత్తం 309 మందికి వైద్య సేవలు అందించారు. వీటిలో ప్రసూతి పరీక్షలు56 మందికి, మానసిక చికిత్సలు 18 మందికి, కంటి పరీక్షలు 119 మందికి, జనరల్ పరీక్షలు 116 మందికి వైద్య పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల పండుస్వామి, ఉపసర్పంచ్ తలారిశ్రీనివాస్, ట్రస్టుబోర్డు చైర్మన్ తోట వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటి అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ ధనుమూరి తాతాజీ, ఆకుల బులినాగేశ్వరరావు, కంకటాల సతీష్, ఎంపీడీవో ఎండీ అమీలుజమ, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ ఆర్ దివ్య, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎల్ సాయిబాలాజీ, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ కె నాగరాజు, డాక్టర్ పి కిరణ్, కంటి వైద్య నిపుణులు ఎస్ రామిరెడ్డి, సీహెచ్‌ఓ ఎం మురళి, ఎంపీహెచ్‌ఏ మేల్ జెఎస్ గనిరాజు, పంచాయితీ కార్యదర్శి ఫణిరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యానికి సురక్ష

ఇరగవరం: ప్రజల ఆరోగ్య సమస్యలు గుర్తించి ఉచితంగా మందులు అందజేయడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని కె ఇల్లిందలపర్రు సొసైటి అధ్యక్షులు మల్లిరెడ్డి నాగార్జున తెలిపారు. కె.ఇల్లిందలపర్రు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందించి వారిని పూర్తి ఆరోగ్యవంతులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 360 మంది రోగులను పరీక్షించారు. వీరందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్టా నాగమణి, ఎంపీటీసీ పిల్లి కాంత కుమారి, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, మండల ఎస్సీ సెల్ నాయకులు గోగి బాబీ, నాయకులు, గరికిపాటి సతీష్, ఎంపీడీవో ఎ శ్రీనివాస్, అధికారులు నాయకలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా ఆరోగ్య సురక్ష సర్వే

తణుకు టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి మండలంలోని వివిధ సచివాలయాల పరిధిలో వైద్య సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ తిరిగి సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండలంలోని వేల్పూరు, దువ్వ, మండపాక, తేతలి, ముద్దాపురం, కోనాల గ్రామాల్లోని వైద్య సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ తిరిగి బీపీ, సుగర్ పరీక్షలు నిర్వహించి సురక్ష శిబిరానికి సంబంధించిన పత్రాలను అందజేస్తున్నారు. మండపాక గ్రామంలో నిర్వహించి సర్వేలో వైద్య సిబ్బందితో పాటు గ్రామ సర్పంచ్ జానా వెంకటలక్ష్మీ, మండల ఎంపీటీసీ సభ్యులు కాళ్ల సన్యాసిరావు, సొసైటీ అధ్యక్షురాలు వై విజయమూర్తి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, సచివాలయ కార్యదర్శి, వలంటీర్లు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం రూరల్: శిబిరం వద్ద ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్



తణుకు టౌన్: మండపాకలో ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది, సర్పంచ్ ఇతర నాయకులు



తణుకుటౌన్: కొమరవరంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న మండల సచివాలయాల కన్వీనర్ రాజేష్

జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- ఇటుకులగుంటలో గడపగడపకు మన ప్రభుత్వం



తాడేపల్లిగూడెం మండలం ఇటుకులగుంట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. బుధవారం రాత్రి తాడేపల్లిగూడెం మండలం మెట్ట ఉప్పరగూడెం పంచాయతీ పరిధి ఇటుకులగుంట, అమృతపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ పెడనలో పావలా ప్రభుత్వమని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండించారు. జగన్‌ను విమర్శించే స్థాయి పవన్‌కల్యాణ్‌కు లేదన్నారు. స్థాయికి మించి మాట్లాడుతున్నావని హెచ్చరించారు. సినిమా సినిమాకు మధ్య గ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్‌కు వస్తావని, అటువంటి నిన్ను కొత్తగా ప్రజలు చూస్తారని, అది అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ప్రజల్ని దోచుకుంటే... జగన్ సంతోష పెడుతున్నారన్నారు. చంద్రబాబును కోర్టు జైల్‌లో పెట్టిందని, చంద్రబాబుకు పాదాభివందనం చేసి, ప్యాకేజీ మాట్లాడుకుని పొత్తు ప్రకటించావని విమర్శించారు. ప్రజల స్పందన తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు. ప్రజలు స్వార్థపరులు కారన్నారు. జగన్‌ను నీ తాత కూడా గద్దె దింపలేడన్నారు. గ్రామంలో రోడ్డు నిర్మాణానికి, ఇంటి స్థలాలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలని స్థానికులు కోరడంతో సంబంధిత శాఖఅధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, వైస్ ఎంపీపీ కట్టా రంగబాబు, ఎమ్పీటీసీలు వీరమళ్ళ వెంకన్న, మార్లపూడి సుబ్బారావు, కొమ్ముగూడెం సొసైటీ డైరెక్టర్ కామన చంద్రరావు, ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, పీఆర్ డీఈ వీఎన్.వేణుగోపాల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆర్.శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఏఈ అల్లు రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఘంటా మానస, ఈవో ఆర్‌వీ.బ్రహ్మం, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ కే.నాగేశ్వరరావు, గ్రామ నాయకులు మాగంటి అప్పన్న, మాగంటి శ్రీను, మెతుకుమిల్లి చింతారావు, వేముల రాంబాబు, గోకనబోయిన వరప్రసాద్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మాధవరంలో గడప గడపకు మన ప్రభుత్వం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని మాధవరం గ్రామంలో గురువారం సాయంత్రం 5 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు మంత్రి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

దివ్యాంగులకు మానవత సహకారం



దివ్యాంగులకు కళ్ల అద్దాలను పంపిణీ చేస్తున్న జిల్లా మానవత సంస్థ అధ్యక్షుడు మోహనరావు, తదితరులు

తణుకు టౌన్: దివ్యాంగులకు సంక్షేమానికి మానవత సంస్థ తన వంతు సహకారం అందిస్తుందని జిల్లా మానవత సంస్థ అధ్యక్షుడు తాడేపల్లి మోహనరావు చెప్పారు. బుధవారం తణుకు రోటరీ క్లబ్‌లో వివిధ గ్రామాలకు చెందిన 30 మంది దివ్యాంగులకు హైదరాబాద్‌కు చెందిన ఈమని రామకృష్ణ, త్రిపుర దంపతుల ఆర్థిక సహాయంతో కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి తణుకు మానవత సంస్థ అధ్యక్షుడు అక్కాపంతుల బాలాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ తణుకు మానవత సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మానవత సంస్థ జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులకు అవసరమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవత జిల్లా శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు, రీజియన్ కన్వీనర్ ఎస్వీ సతీష్‌బాబు, కోశాధికారి అక్కిన కాశీవిశ్వనాథం, ఆలపాటి సుబ్బారావు, ఆకెళ్ల సుబ్రహ్మణ్యం, కేవీ రమణమూర్తి, బీ రామ కాశీ, అర్జి భాస్కరరావు, పులమాల రామభద్రం, బీ దుర్గా పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ వెళ్లే వారు తగిన జాగ్రత్తలు తీసుకోండి



గట్టిం మాణిక్యాలరావుకు వినతిపత్రం ఇస్తున్న గల్ఫ్ బాధితులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని క్రైం డెనెస్ సొసైటీ, ప్రవాస ఆంధ్రుల సేవా కేంద్రం అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు విజ్ఞప్తి చేశారు. ఒమన్ దేశానికి వెళ్లి అక్కడ ఇబ్బందులు పడుతున్న అంగాని శ్రీనును ఇండియాకు తీసుకురావాలని కోరుతూ బుధవారం గల్ఫ్ హెల్ప్ కార్యక్రమంలో శ్రీను భార్య దుర్గ, కుటుంబ సభ్యులు మాణిక్యాలరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గట్టిం మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్.యానం గ్రామానికి చెందిన అంగాని శ్రీను జీవనోపాధి కోసం ఒమన్ దేశానికి వెళ్లారన్నారు. అక్కడ అనారోగ్యంతో బాధపడుచూ అనేక రకాలైన ఇబ్బందులు పడటంతో పాటు అక్కడ యాజమానాలు తీవ్రమైన మానసిక వేధింపులకు గురి చేస్తున్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం రావడంతో శ్రీను కుటుంబ సభ్యులు తనను సంప్రదించారని, వినతిపత్రం అందజేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీనును ఇండియాకు తీసుకువస్తానని హామీ ఇచ్చారు.

నేడు గురుపూజోత్సవ కార్యక్రమానికి మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తణుకు ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలో గురువారం గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ మురాల సుధాకర్ తెలిపారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభించే ఈ గురుపూజోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎమ్మెల్సీలు టి.కల్పలతారెడ్డి, వంకా రవీంద్రనాథ్, డీఈవో ఆర్.వెంకటరమణ, ఏలూరు జిల్లా డీఈవో పి.శ్యామ సుందర్ హాజరవుతారని చెప్పారు.

ఈ-కేవైసీకి మూడు రోజులే గడువు

తాడేపల్లిగూడెం రూరల్: రైతులందరూ ఈ-కేవైసీ చేయించుకోవాలని, శనివారం సాయంత్రంతో సమయం ముగుస్తుందని మండల వ్యవసాయాధికారి ఆర్.ఎస్.ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఈ-కేవైసీ చేయించుకొనే వారు వెంటనే రైతుభరోసా కేంద్రం ఇన్‌చార్జ్‌ని సంప్రదించాలన్నారు. ఓటీపీ, వేలిముద్ర వేయడం ద్వారా ఈకైవేసీ పూర్తి చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన వెంకట్రామన్నగూడెం, తాడేపల్లి, మాధవరం, మెట్ట ఉప్పరగూడెం, దండగర్రలలో పర్యటించి, ఈ-కేవైసీ నమోదును పరిశీలించారు. అక్టోబరు మూడో వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని, రైతులు త్వరగా ఈ-కేవైసీ, ఈ-క్రాప్ పూర్తి చేసుకోవాలన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించడం అభినందనీయం

తణుకు టౌన్: భారతీయ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న యోధులను స్మరించుకుని వారి విగ్రహాలను ఏర్పాటు చేసిన రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చాలా అభినందనీయమని జిల్లా మానవత సంస్థ అధ్యక్షుడు తాడేపల్లి మోహనరావు చెప్పారు. బుధవారం తణుకు బ్యాంక్ కాలనీలో తణుకు స్వాతంత్ర్య ఉద్యమ యోధుల విగ్రహాలను ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మానవత జిల్లా శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు, తణుకు శాఖ అధ్యక్షుడు అక్కాపంతుల బాలాజీ, ఎస్వీ సతీష్ బాబు, అక్కిన కాశీ విశ్వనాథం, ఆలపాటి సుబ్బారావు, అర్జి భాస్కరరావు, బీ రామ కాశీ, పులమాల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.